


దిన పత్రిక

# తొలి సమయం

వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 162 ఆదివారం 15-06-2025 ఎడిటర్ : వేముల అయోధ్య రాములు పేజీలు : 4 వెల : 5 రూ/..



## కఠినంగా కనిపించినా..

# అభిమానమే!

### గద్దర్ అవార్డుల ప్రదానోత్సవంలో సీఎం రేవంత్

**హైదరాబాద్, జూన్ 14:**
"రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా కనిపిస్తుంది. ప్రభుత్వాన్ని నడిపేటప్పుడు కొన్ని నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుంది. కానీ, మిమ్మల్ని అభిమానంగా చూసుకుంటుంది. మీ అభివృద్ధికి నూటికి నూరు శాతం తోడ్పా టు నందిస్తుంది. మిమ్మల్ని ప్రోత్సహించడానికి, అభినంది ంచడానికి, మీకు సముచిత స్థానం కల్పించడానికి ప్రయత్నం చేస్తుంది" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సినీ ప్రముఖులను ఉద్దేశించి అన్నారు. తెలంగాణ రాష్ట్రం 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీని సాధించాలన్న లక్ష్యంతో రూపొందిస్తున్న 'తెలంగాణ రైజింగ్–2047' విజన్ డాక్యుమెంట్‌లో ఒక చాప్టర్‌ను సినీ పరిశ్రమకు కేటాయిస్తున్నామని తెలిపారు. దానికి తగినట్లుగా చాప్టర్‌ను రచించాలని సినీ ప్రముఖులకు సూచించారు.

శనివారం రాత్రి హైటెక్స్‌లో జరిగిన 'తెలంగాణ గద్దర్ ఫిలిం అవార్డుల' ప్రదానోత్సవ కార్యక్రమంలో సీఎం పాల్గొని మాట్లాడారు. "సుమారు 14 ఏళ్ల తర్వాత తెలంగాణ ప్రభుత్వం ఈ అవార్డుల ప్రదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. దీనిని నిర్వహించాలని సినీ ప్రముఖులు, దిల్‌రాజు వంటివారు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదించారు. ఇంత అద్భుతమైన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డిరెడ్డి వెంకట్‌రెడ్డి, మంత్రి వాకిటి శ్రీహరి, సినీ ప్రముఖులకు నా అభినందనలు. కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వం సినీ పరిశ్రమను గౌరవించి, మీకు అవసరమైన అన్ని వసతులను ఏర్పాటు చేయడమే కాకుండా, మిమ్మల్ని అభినందించాలన్న ఆలోచనతో ఈ అవార్డులను మళ్లీ పునఃప్రారంభించింది" అని రేవంత్ వివరించారు.

# ఇరాన్‌లో భారీ విధ్వంసం

**తొలిసారి ఆర్థిక మూలాలు లక్ష్యంగా ఇజ్రాయెల్**

**బుషెహర్, సౌత్‌పార్స్ చమురు క్షేత్రాలపై దాడి**

**ఇరాన్ చుట్టూ 78 ఇజ్రాయెల్ ఫైటర్ జెట్లు**

**150 టార్గెట్లపై దాడులు.. 78 మంది మృతి**



**టెల్‌అవీవ్/న్యూఢిల్లీ, జూన్ 14:**
ఇజ్రాయెల్ దాడులతో ఇరాన్‌లో భారీ విధ్వంసం జరుగుతోంది. శనివారం తెల్లవారుజాము వరకు ఇరాన్ క్షిపణి కేంద్రాలనే లక్ష్యంగా చేసుకున్న ఇజ్రాయెల్.. సాయంత్రం తొలిసారి ఆర్థిక మూలాలపై విరుచుకుపడింది. బుషెహర్ చమురు క్షేత్రాలు (ఇక్కడే అణు విద్యుత్తు కేంద్రం ఉంది), సౌత్ పార్స్ న్యాచురల్ గ్యాస్ క్షేత్రాలపై దాడులు చేసింది. ఆ ప్రాంతాల్లో పెద్దఎత్తున మంటలు ఎగిసిపడుతున్నాయని ఇరాన్ అధికారిక వార్తాసంస్థ తస్నీమ్ న్యూస్ పేర్కొంది. ఇరాన్ సుప్రీంలీడర్ ఖమేనీ ఇంటికి సమీపంలోనూ క్షిపణులు పడ్డాయని వెల్లడించింది. ఐక్య రాజ్య సమితి(ఐరాస) అణు విభాగం చీఫ్ రాఫెల్ గ్రోసీ కూడా ఓ ప్రకటన ద్వారా ఇరాన్‌లోని నటాంజ్(షాహిద్ అహ్మదీ రోషన్) అణు కేంద్రం ధ్వంసమైనట్లు నిర్ధారించారు. ఇరాన్ మొత్తం తమ టార్గెట్‌లో ఉందని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ప్రకటించగా.. ఇప్పటి వరకు జరిగిన దాడుల్లో 9 మంది కీలక సైంటిస్టులు, 16 మంది మిలటరీ జనరళ్లను హతమార్చినట్లు ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస(ఐడీఎఫ్) వెల్లడించింది. వీరిలో ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ ముఖ్య సలహాదారు షంఖానీ, చీఫ్ ఆఫ్ స్టాఫ్ ఆఫ్ ఇరానియన్ ఆర్మ్‌డ్ ఫోర్సెస్ మహమ్మద్ బఘేరీ, ఎమర్జెన్సీ రెస్పాన్స్ చీఫ్ గులామ్ అలీ రషీద్, ఇంటెలిజెన్స్ చీఫ్ గులామ్–అల్–మర్హాబ్, ఇస్లామిక్ రివొల్యూషనరీ గార్డ్ కార్ప్స్(ఐఆర్‌జీసీ) కమాండర్ హుస్సేన్ సలామీ, ఐఆర్‌జీసీ ఎయిర్ కమాండర్ ఆమిర్ అలీ హాజీజాదే,డ్రోన్ల విభాగం కమాండర్ తాహెర్ పుర్, ఎయిర్ డిఫెన్స్ కమాండర్ దావూద్ షిహ్యాన్, క్షిపణి విభాగం కమాండర్ మహమ్మద్ బఘేరీ ఉన్నారు. దీంతో ఇరాన్ త్రివిధ దళాలు పెద్దదిక్కులను కోల్పోయినట్లయింది.

# స్ఫూర్తిదాయకంగా సుప్రీంకోర్టు తీర్పులు

**హైకోర్టు న్యాయమూర్తుల ప్రశంస**




**హైదరాబాద్, జూన్ 14:** సుప్రీంకోర్టు ఇచ్చిన అనేక చరిత్రాత్మక తీర్పులు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాయని పలువురు హైకోర్టు న్యాయమూర్తులు పేర్కొన్నారు. 75 ఏళ్ల చరిత్రలో సూప్రీంకోర్టు నిర్దేశించిన న్యాయసూత్రాలు, కీలక తీర్పులు దేశంలోని న్యాయవ్యవస్థకు మార్గదర్శనం చేస్తున్నాయని తెలిపారు. మార్వాడీ శిక్షా సమితి (ఎంఎస్ఎస్) లా కాలేజీ ఆధ్వర్యంలో '75 ఏళ్ల సుప్రీంకోర్టు ప్రస్థానం'పై ఉస్మానియా యూనివర్సిటీ లా కాలేజీ, తెలంగాణ ఉన్నత విద్యామండలి సహకారంతో సెమినార్ జరిగింది. శనివారం బేగంపేట ప్లాజా హెూటల్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ టి. మాధవీదేవి, జస్టిస్ నందా, జస్టిస్ రాధారాణి, జస్టిస్ నందికొండ నర్సింగ్‌రావు, పాట్నా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అభిషేక్‌రెడ్డి, ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి తదితరులు పాల్గొన్నారు. న్యాయవ్యవస్థకు సంబంధించిన పలు అంశాలపై వారు ప్రసంగించారు. ప్రాథమిక హక్కుల సంరక్షణలో సుప్రీంకోర్టు పాత్రను జస్టిస్ రాధారాణి వివరించారు. మహిళల హక్కులకు భంగం కలగకుండా సర్వోన్నత న్యాయస్థానం తీసుకుంటున్న చర్యలపై జస్టిస్ మాధవీ దేవి ప్రసంగించారు. సుప్రీంకోర్టు ఇచ్చిన పలు కీలక తీర్పుల ప్రభావాన్ని ఇతర న్యాయమూర్తులు వివరించారు. ప్రాథమిక హక్కుల సంరక్షణలో సుప్రీంకోర్టు పాత్రను జస్టిస్ రాధారాణి వివరించారు. మహిళల హక్కులకు భంగం కలగకుండా సర్వోన్నత న్యాయస్థానం తీసుకుంటున్న చర్యలపై జస్టిస్ మాధవీ దేవి ప్రసంగించారు. సుప్రీంకోర్టు ఇచ్చిన పలు కీలక తీర్పుల ప్రభావాన్ని ఇతర న్యాయమూర్తులు వివరించారు.

# బనకచర్లపై సుప్రీంకు వెళతాం

**ఏపీ జల దోపిడీపై సర్కారులో స్పందన లేదు..**

**ఇద్దరు కేంద్ర మంత్రులూ మౌనంగా ఉన్నారు: హరీశ్**



**హైదరాబాద్, జూన్ 14:**
గోదావరి–బనకచర్ల అనుసంధానం ద్వారా ఆంధ్రప్రదేశ్ జల దోపిడీ చేస్తోందని మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. గోదావరి పరీవాహక ప్రజలతో కలిసి బనకచర్ల ప్రాజెక్టుకు వ్యతిరేకంగా సుప్రీం కోర్టుకు వెళతామని తెలిపారు. తెలంగాణ భవన్‌లో శుక్రవారం పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా గోదావరి–బనకచర్ల ప్రాజెక్టును హరీశ్‌రావు వివరించారు. కృష్ణా జలాల్లో దోపిడీ జరిగినప్పుడు కూడా ఈ ప్రభుత్వం స్పందించలేదని, ఇప్పుడు గోదావరి జలాలపై ఏపీ అక్రమంగా టెండర్లు పిలుస్తుంటే మౌనంగా ఉందని మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డిలకు ప్రతిపక్షాల మీద ఇరిటేషన్ తప్ప, ఇరిగేషన్ మీద దృష్టి లేదని విమర్శించారు. రాజకీయ ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నారని ఆరోపించారు. నాడు మహారాష్ట్రతో 2 టీఎంసీల నీటి కోసం బాబ్లీ ప్రాజెక్టుపై చంద్రబాబు పోరాటం చేశారని, నేడు 200 టీఎంసీల బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణంపై తెలంగాణ అంతకు ఎన్ని రెట్లు పోరాటం చేయాలని ప్రశ్నించారు. ఇది 200 టీఎంసీలతో ఆగిపోదని, భవిష్యత్తులో 400 టీఎంసీలకు పెంచుకునేందుకు ఏపీ సర్కార్ కుట్ర పన్నుతోందని హరీశ్ పేర్కొన్నారు.

**కేంద్రంపై నోరు మెదపరెందుకు..?**
తెలంగాణకు 8 మంది కాంగ్రెస్ ఎంపీలు, 8 మంది బీజేపీ ఎంపీలు ఉన్నా రాష్ట్రానికి జలాల విషయంలో జరుగుతున్నఅన్యాయంపై ఎవరూ మాట్లాడటం లేదని హరీశ్ ధ్వజమెత్తారు. ఇద్దరు కేంద్ర మంత్రులు కూడా నోరు మెదపకపోవడం విడ్డూరమన్నారు. "మీ దోస్తానా కోసం రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెడతారా..? కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆంధ్రాకు పది రెట్లు నిధులు ఇచ్చామని చెప్పినప్పుడు కూడా మీరు ఎందుకు స్పందించరు..?" అని రేవంత్‌ను ప్రశ్నించారు. గతంలో ఎఫ్ఆర్‌బీఎం పేరు చెప్పి కాళేశ్వరం ప్రాజెక్టుకు నిధులు రాకుండా కేంద్రం అడ్డంకులు సృష్టించిందని తెలిపారు. నేడు చంద్రబాబుకు బనకచర్ల ప్రాజెక్టు కోసం 50 శాతం నిధులు కేటాయించి, మిగతా 50 శాతం నిధుల కోసం రాష్ట్ర ఎఫ్ఆర్‌బీఎం పరిమితిని మినహాయించి రుణాలు పొందేలా వెసులుబాటు కల్పించిందని ధ్వజమెత్తారు. నిధుల్లో, నీటి కేటాయింపుల్లో కేంద్రం సవతి తల్లి ప్రేమ చూపిస్తుంటే, రేవంత్ సర్కారు మౌనంగా ఉంటోందని విమర్శించారు. ఏపీ జల దోపిడీకి వ్యతిరేకంగా అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు నిర్వహించి, ఈ ప్రాజెక్టులు నిర్మించడానికి వీల్లేదని ఏకగ్రీవంగా తీర్మానించి కేంద్రానికి పంపాలని డిమాండ్ చేశారు.

# 'ఏఐ-171' రద్దు!

**దానిస్థానంలో ఏఐ-159**

**విమాన ప్రమాద మృతులకు నివాళిగా నెంబరుకు స్వస్తి**




**న్యూఢిల్లీ, జూన్ 14:** అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిర్ ఇండియా... ఏఐ–171 విమాన ప్రమాదంలో 274 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ నేపథ్యంలో ఎయిర్ ఇండియా సంస్థ 'ఏఐ–171' నెంబరును రద్దు చేస్తున్నట్టు ప్రకటించింది. తమ ప్రయాణికుల మనోభావాలను, వారి సెంటిమెంటును దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపింది. ఇక నుంచి అహ్మదాబాద్ నుంచి లండన్ వెళ్లే విమానం ఏఐ–159 నెంబరుతో అందుబాటులోకి వస్తుందని పేర్కొంది. దీనిపై ఎయిర్ ఇండియా వర్గాలు మీడియాతో మాట్లాడుతూ.. ఏదైనా దుర్ఘటన సంభవించినప్పుడు సాధారణంగా విమాన నెంబర్లను మారుస్తారని, ఇది అంతటా జరిగే ప్రక్రియేనని తెలిపాయి. అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర విమాన ప్రమాదంలో మృతి చెందిన వారికి నివాళిగా ఏఐ–171ను ఏఐ–159గా మార్పు చేసినట్టు పేర్కొన్నాయి. అహ్మదాబాద్ ఎయిరిండియా (బోయింగ్ డ్రీమ్‌లైనర్) విమాన ప్రమాదంలో మాదిరే 27 ఏళ్ల క్రితం జరిగిన మరో విమాన ప్రమాదంలో థాయ్ గాయకుడు రువాంగ్సాక్ లోయ్‌చుషాక్ ఒక్కరే సురక్షితంగా బతికి బయట పడ్డారు. అహ్మదాబాద్ నుంచి లండన్ బయలుదేరిన ఎయిరిండియా విమానంలో ప్రయాణిస్తున్న 242 మందిలో మృత్యుంజయుడైన భారత సంతతి బ్రిటన్ పౌరుడు రమేశ్ బిశ్వాస్.. తాను కూర్చున్న '11ఎ' సీటు పక్కనే ఎమర్జెన్సీ ఎగ్జిట్ ఉండటం వల్లే ప్రాణాలతో బయటపడ్డానని చెప్పారు. 1998 డిసెంబర్ 11న దక్షిణ థాయిలాండ్‌లో ల్యాండవుతూనే ప్రమాదానికి గురైన థాయి ఎయిర్‌వేస్ విమాన ప్రయాణికుల్లో రువాంగ్సాక్ కూడా '11ఏ' సీటులో కూర్చోవడం వల్లే ప్రాణాలతో బయటపడ్డారు.

## ఎన్‌కౌంటర్‌లో నలుగురు మావోయిస్టులు మృతి

**భోపాల్, జూన్ 14:** మధ్యప్రదేశ్ బాలాఘాట్ జిల్లాలో శనివారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. వీరిలో ముగ్గురు మహిళలు ఉండగా.. ఓ పురుషుడు ఉన్నట్లు పోలీస్ ఉన్నతాధికారులు వెల్లడించారు. బాలాఘాట్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారంటూ నిఘావర్గాల నుంచి పోలీసులు, భద్రతా దళాలకు సమాచారం అందింది. దీంతో అటవీ ప్రాంతంలో సంయుక్తంగా కూంబింగ్ నిర్వహించారు. ఈ క్రమంలో భద్రతా బలగాలకు మావోయిస్టులు తారసపడ్డారు. దీంతో ఇరువర్గాల మధ్య భీకర కాల్పులు జరిగాయి. మరోవైపు ఛత్తీస్‌గఢ్‌లోని అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు నిరంతరాయంగా కూంబింగ్ నిర్వహిస్తున్నాయి. ఆ క్రమంలో భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య పలుమార్లు జరిగిన ఎదురు కాల్పుల్లో వందల మంది మావోయిస్టులు హతమయ్యారు. వారిలో అగ్రనేతలు సైతం ఉన్నారు. అయితే ఈ కూబింగ్‌ను తట్టుకోలేక కొందరు మావోయిస్టులు సరిహద్దు రాష్ట్రమైన మధ్యప్రదేశ్‌లోని పలు జిల్లాలోకి ప్రవేశించారంటూ నిఘావర్గాల వద్ద స్పష్టమైన సమాచారం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఆయా జిల్లాల్లో భద్రతా బలగాలు కూంబింగ్ నిర్వహిస్తున్నాయి. మార్చి, 2026 నాటికి దేశంలో మావోయిస్టులను నిర్మూలిస్తామని కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా స్పష్టమైన ప్రకటన చేశారు. ఈ నేపథ్యంలోనే వారి నిర్మూలనకు కేంద్రం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. అయితే తాము చర్చలకు సిద్ధమని, ఆపరేషన్ కగార్ ఆపాలంటూ మవోలు చేసిన విన్నపాన్ని అటు కేంద్ర ప్రభుత్వం కానీ ఇటు ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం కానీ పరిగణలోకి తీసుకోకపోవడం గమనార్హం.

# ఘనంగా ఎమ్మెల్యే కూనంనేని జన్మదిన వేడుకలు



తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ జూన్ 14

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం నియోజకవర్గ ఎం ఎల్ ఎ కూనంనేని సాంబశివరావు జన్మదిన వేడుకలను సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారుసుజాతనగర్ మండల కేంద్రంలోని రజబ్ అలీ భవన్ లో సిపిఐ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీగా తరలివచ్చి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారుఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారుఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు కుమారి హనుమంతరావు, జక్కుల రాములు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి పొదిల శ్రీనివాసరావు, ఏఐటీయూసీ మండల అధ్యక్షులు వీర్ల మల్లేష్, రైతు సంఘం అధ్యక్షులు కార్యదర్శి మదన్ సింగ్, తాళ్లూరి ధర్మరావు, ఏఐటీయూసీ వర్కింగ్ ప్రెసిడెంట్ బొడ్డు కేశవరావు, ఆటో యూనియన్ అధ్యక్షులు వీర్ల దుర్గాప్రసాద్, మాజీ ఎంపీటీసీ ముక్కెర మురళి, మూడు గణేష్ ఏఐటీయూసీ ఆర్గనైజర్ సెక్రెటరీ మేకల వెంకటేష్, సిపిఐ నాయకులు బండి రమేష్, శ్రీను, లావుడియా గోపి, కుమారి కృష్ణ, దండు నాగేశ్వరరావు, గడ్డం రాజేందర్, నాగ మల్లేష్, వెంకన్న, రవి, రాజేష్, తదితరులు పాల్గొన్నారు

# కేసుల సత్వర పరిష్కారానికి లోక్ అదాలత్

**- జిల్లా వ్యాప్తంగా 9 బెంచ్ లో జాతీయ లోక్ అదాలత్ నిర్వహణ**

**- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పాటిల్ వసంత్**

**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 14**

క్షణికావేశంలో చేసిన తప్పులను పెద్దమనసుతో క్షమించి రాజీమార్గంలో పయనించాలని సూచించారు. సమాజ సుఖశాంతులకు రాజీమార్గమే ఉత్తమమని న్యాయమూర్తి అన్నారు. కలహిస్తున్న కక్షిదారుల ముఖాలపై చిరునవ్వు చూడడమే లోక్ అదాలత్ ధ్యేయమని స్పష్టం చేశారు. కలహాలు లేని సమాజమే అభివృద్ధి చెందుతుందని అన్నారు. కుటుంబ కలహాలను విడనాడి తమ యొక్క కేసులను సామరస్యంగ రాజీమార్గం ద్వారా జాతీయ లోక్ అదాలత్ లో పరిష్కరించుకోవడం ద్వారా డబ్బు, సమయం ఆధాతో పాటు ఇరువురు స్వేచ్ఛ జీవితాన్ని గడుపుతారని శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన న్యాయ అవగాహన కార్యక్రమంలో న్యాయమూర్తి తెలిపారు. ఇంట్లో భార్యాభర్తలు చిన్న చిన్న సమస్యలను అక్కడే పరిష్కరించుకోవాలని కోర్టు మెట్ల వరకు రావద్దని తెలిపారు. కోర్టు కేసుల సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవాలని అందుకు జాతీయలో లోక్ అదాలత్ మంచి వేదిక అని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్ తెలిపారు. కక్షిదారులకు మధ్యాహ్నం పులిహార,మంచినీటి సదుపాయాన్ని కల్పించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కె. కిరణ్ కుమార్, మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి కె. సాయిశ్రీ, రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి రవికుమార్, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ మెండు రాజమల్లు, కొత్తగూడెం బార్ అసోసియేషన్



అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వి. పురుషోత్తం రావు, డిప్యూటీ కౌన్సిల్ పి.నిరంజన్ రావు న్యాయవాదులు పాల్గొన్నారు. మెంబర్లుగ ఎ. పార్వతి, పి. విటల్, జి. రామచంద్రారెడ్డి, ఎన్ ప్రతిభ, వై. యుగంధర్ నాయుడు వ్యవహరించారు.

# రైతు నేస్తం కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల**




**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 14**

ఈ నెల 16 సోమవారం జరుగు రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి రైతులతో ముఖాముఖి మాట్లాడుతారని, ఈ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశించారు. సోమవారం నిర్వహించి రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా సాయంత్రం నాలుగు గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రైతులతో ముఖాముఖి మాట్లాడనున్న నేపథ్యంలో కార్యక్రమ ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో శనివారం కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఉన్న 58 రైతువేదికలలో రైతు నేస్తం కార్యక్రమం నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు సోమవారం అన్ని రైతు వేదికలను పండుగ వాతావరణం లో మామిడి తోరణాలు, రంగవల్లులతో అలంకరించాలని అధికారులను ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం రెండున్నర గంటలకే రైతు వేదిక వద్దకు రైతులు చేరుకునేలా చర్యలు చేపట్టాలని అన్నారు. ఆడియో మరియు వీడియోలో ఎటువంటి సాంకేతిక లోపాలు తలెత్తకుండా సరిచూసుకోవాలని ఏవైనా సమస్యలు ఉంటే రేపటిలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. రైతు వేదికలకు విచ్చేసే రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. మహిళా రైతులు కూడా పెద్ద ఎత్తున హాజరు అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులకు ఆహ్వానాలను పలకాలని అధికారులకు సూచించారు. ప్రతి రైతు వేదికలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ మరియు మండల స్థాయిలో ఎంత మంది రైతులకు ఎంత మొత్తంలో రైతు భరోసా జమ అవుతున్నదో వివరాలను అందుబాటులో ఉంచాలన్నారు. రైతు వేదికలకు పెద్ద ఎత్తున రైతులు హాజరవుతారు కాబట్టి, రైతు వేదికల వెలుపల ఏబిసిడి డ్రైవ్ పై అవగాహన కల్పించే విధంగా స్టాల్స్ ను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. రైతు నేస్తం కార్యక్రమానికి రైతు వేదిక పరిధిలో మునగ సాగు చేపట్టి లబ్ధి చేకూరిన రైతులను ఆహ్వానించి వారి ద్వారా ఇతర రైతులకు మునగ సాగు ద్వారా వచ్చే లాభాలపై అవగాహన కల్పించాలన్నారు. రైతు నేస్తం కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న ఏపీఎంలు కూడా హాజరు కావాలని, దాని ద్వారా వారు మహిళా సమైక్య సభ్యులకు అజోల్ల పెంపకం, బయోచార్ తయారీ, చేపల పెంపకం తదితర వాటిపై సభ్యులకు అవగాహన కల్పించడం ద్వారా వారు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అని కలెక్టర్ సూచించారు. ఇంకుడు గుంతల నిర్మాణంలో దేశం మొత్తం జిల్లా వైపు చూస్తుందని దీనికి సహకరించిన ప్రతి అధికారి, ఉద్యోగస్తులను కలెక్టర్ అభినందించారు. రానున్న వర్షాకాలంలో ఎక్కడైతే వర్షం నీరు నిలుస్తుందో అక్కడ వెంటనే ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు.

# లోక్ అదాలత్‌లో రాజీ పడితే ఇరు వర్గాలు గెలిచినట్లే

**జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి.**



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు జూన్ 14**

ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణంలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ఇల్లందు మండల న్యాయ సేవ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమానికి ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ వారు మాట్లాడుతూ లోక్ అదాలత్ ముఖ్య ఉద్దేశం కక్షిదారులు క్షణికావేశంలో పెట్టుకున్న పోలీస్ కేసులు రాజిపడదగిన, మనోవర్తి , గృహింస , చెక్ బౌన్స్ , ప్రామిసరీ నోటు కేసులు ఇట్టి కేసులలో ఇరువర్గాలు కోర్టుకు వచ్చి రాజి కుదుర్చుకున్నట్లైతే ఇరురవర్గాలు గెలిచినట్లే అవుతుంది. తద్వారా ఎంతో విలువైన కాలాన్ని, డబ్బును ఆదా చేసుకోవచ్చునని, అంతేకాకుండా ఒకసారి లలోక్ అదాలత్ లో రాజీ పడినట్లయితే పైకోర్టుకు వెళ్లి అప్పిల్ అవకాశం ఉండదని. కక్షిదారులు గ్రామస్థాయిలో పెద్దమనుషుల సమక్షంలో రాజి చేసుకున్న కేసులలో వారు చేసే అగ్రిమెంట్లకు చట్టబద్ధత ఉండదని. కోర్టు వచ్చి లోక్ అదాలత్ ద్వారా రాజీ పడినట్లయితే చట్టబద్ధత ఉంటుందని , కక్షిదారులు పంతాలకు పోకుండ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోగలరని తెలిపినారు. అనంతరం ఇల్లందు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జడ్జి చేతుల మీదుగా కక్షిదారులకు మొక్కలు పంపిణీ చేసి విధిగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని తెలిపినారు. ఈ కార్యక్రమంలో జడ్జితో పాటు ఇల్లందు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కే. ఉమామహేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కీర్తి కార్తిక్, సీనియర్ న్యాయవాదులు పెద్దూరి వెంకట నరసయ్య, పప్పుల గోపీనాథ్ దంతాల ఆనంద్, ఎస్, వెంకటేశ్వర్లు జూనియర్ న్యాయవాదులు,పోలీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది ,బ్యాంకు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇమంది ఉదయ్ కుమార్ జన్మదిన వేడుక



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జూన్ 14**

%TUWJ(IJU%) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు కొత్తగూడెం ఎమ్మెల్యే అభ్యర్థి ఇమంది ఉదయ్ కుమార్ జన్మదిన వేడుక ఘనంగా నిర్వహించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంలోని సూర్య ప్యాలెస్ ఫంక్షన్ హాల్ లో కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్ని మండలాల నుంచి యూనియన్లకు అతీతంగా జర్నలిస్టులు తరలివచ్చి ఇమంది ఉదయ్ కుమార్ ను ఘనంగా సన్మానించి మాట్లాడారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం నిరంతరం పోరాటం చేస్తున్న ఉదయ్ కుమార్ రానున్న రోజుల్లో మరింత ఉన్నత పదవులను అలంకరించాలని ఆకాంక్షించారు. కొత్తగూడెం ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రజా సేవకు సైతం శ్రీకారం చుట్టిన ఉదయ్ కుమార్ ప్రజా సేవలో మరింత ముందుకు సాగాలని వక్తలు మాట్లాడారు. కుటుంబ సభ్యులు, జర్నలిస్టులందరి సమక్షంలో ఉదయ కుమార్ కేకును కట్ చేసి శుభాకాంక్షలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యూ జే ఐ జే యు జాతీయ కౌన్సిల్ సభ్యులు దుద్దుకూరు రామారావు, ఐజేయు జిల్లా కార్యవర్గం మరియు యూనియన్ సభ్యులు ఇతర జర్నలిస్టులు, టీయూడబ్ల్యూజే 143 జిల్లా అధ్యక్షులు కల్లోజి శ్రీనివాస్ వారి సభ్యులు సీనియర్ పాత్రికేయులు లోగాని శ్రీనివాస్ అన్ని మండలాల నుంచి సీనియర్ పాత్రికేయులు, టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు సైతం ఆత్మీయ విందుకు హాజరై ఉదయ్ కుమార్ కు శుభాకాంక్షలు తెలిపారు. మరియు వివిధ జర్నలిస్ట్ సంఘాల నాయకులు సభ్యులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలలో అధిక ఫీజుల దోపిడిని అరికట్టాలి

**జిల్లా కలెక్టర్, డీఈవో ఎంవోలు చొరవ తీసుకోవాలి**

**- పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలి**

**విద్యార్థి నిరుద్యోగ జేఏసి జిల్లా చైర్మన్ పంతం విజయేందర్**

**తొలి సమయం దంతాలపల్లి జూన్ 14**



విద్యా సంవత్సరం ప్రారంభమైన క్రమంలో మహబూబాద్ జిల్లాలోని ప్రవేట్ పాఠశాలలో ఫీజుల దోపిడినీ అ రికట్టాలనీ విద్యార్థి నిరుద్యోగ జే ఏ సి జిల్లా చైర్మన్ పంతం విజయేందర్ శుక్రవారం దంతాలపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలోని మాట్లాడుతూ పేద మధ్యతరగతి బడుగు బలహీన వర్గాల విద్యార్థుల నుండి ప్రైవేట్ పాఠశాలలు అధిక ఫీజులను వసూలు చేస్తున్నాయని అన్నారు పాఠ్యపుస్తకాలు టై బెల్టులు యూనిఫాంలో పేరుతో అధిక ఫీజుల వసూళ్లకు పాల్పడుతూన్నారని అలాంటి పాఠశాలలపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు జిల్లా కలెక్టర్ పాఠశాలల తనకి చేపట్టి కఠిన చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఆయా పాఠశాల ఎదుట ధర్నా కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో నాయకులు వెంకన్న శ్రీనివాస్ నరేష్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికుడి ఇంటిని సందర్శించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**తొలి సమయం పాలకుర్తి జూన్ 14**



జనగామ జిల్లా దేవరుప్పుల మండలంలోని కొలుకొండ గ్రామంలో చేనేత వృత్తిని జీవనాధారంగా చేపట్టిన చేనేత కార్మికుడు రచ్చ కృష్ణమూర్తి ఇంటిని పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి శనివారం సందర్శించారు. వారి కుటుంబ జీవనశైలిని సమీక్షిస్తూ, హస్తకళకు సంబంధించిన వివిధ అంశాలను అవగాహన చేసుకున్నారు..ఈ సందర్శనలో ప్రత్యేకత ఏమిటంటే %-% ఎమ్మెల్యే స్వయంగా చేనేత నేస్త్రంతో కూర్చుని, నేసకాన్ని నేసి అనుభవం పొందారు. చేనేత కార్మికుల కష్టాన్ని దగ్గర నుంచి చూసి, వారి ప్రతిభను అభినందించారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. చేనేత మన సంస్కృతి, సమాజ అభివృద్ధికి అద్దం పడుతుంది. నేడు చాలామంది ఈ కళను కొనసాగిస్తూ కుటుంబాలను నిలబెట్టుకుంటున్నారు. కృషితో పాటు కళతో జీవించే రచ్చ కృష్ణమూర్తి వంటి వారిని నేను వ్యక్తిగతంగా అభినందించాలి అనిపించింది. వారి ఇంటికి వచ్చి, వారి జీవితాన్ని దగ్గరగా చూసి నేనెంతో గర్వంగా భావిస్తున్నాను..ప్రభుత్వంగా చేనేత కార్మికుల అభివృద్ధికి నిరంతరంగా కృషి చేస్తాం. వారికి మద్దతుగా నూతన పథకాలు, మార్కెట్ అవకాశాలు, శిక్షణా శిబిరాలు అందించేందుకు మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. మన పాత సంప్రదాయాలకు గౌరవం ఇచ్చే విధంగా ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలను ప్రోత్సహించాలి, అని వారు పేర్కొన్నారు..ఈ సందర్భంగా గ్రామస్థులు, చేనేత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల జీవితాల్లో మార్పుకు ప్రేరణగా నిలిచే ఈ కార్యక్రమం గ్రామంలో సానుకూల స్పందన తెచ్చింది..

# రక్తదాతలందరూ ప్రాణదాతలే కలెక్టర్ డాక్టర్ సత్య శారద




**తొలి సమయం వరంగల్ జూన్ 14**
రక్తదాతలందరూ ప్రాణదాతలని, ఇది సామాజిక బాధ్యత అని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. ప్రపంచ రక్తదాన దినోత్సవ సందర్భంగా శనివారం వరంగల్ లోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాల్ లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని కలెక్టర్ డాక్టర్ సత్య శారద ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రక్తదానం అనేది అన్ని దానాల కంటే గొప్ప దానం అని అన్నారు. రక్తదానం చేసేందుకు ప్రతి ఒక్కరు ముందుకు వచ్చినప్పుడే ఆపద సమయంలో ఉపయోగ పడుతుందని, రక్తం ఏ సమయంలో ఎప్పుడు అవసరం అవుతుందో ఎవరికి తెలియదన్నారు. ప్రమాదాల బారిన పడిన సమయంలో, రక్తహీనతతో బాధపడుతున్న వారికి ఇలా రకరకాల సమయాల్లో రక్తం అవసరమవుతుందని, ఐఎం ఏ, స్వచ్ఛంద సంస్థలు రక్తదానాల శిబిరాలు నిర్వహించడం ఎంతో సంతోషకరమని తెలిపారు. ఆపదలో ఆదుకునేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు వస్తున్నాయని, జిల్లాలో ఉన్న స్వచ్ఛంద సంస్థలు రక్తదానం శిబిరాలు నిర్వహించటం అత్యవసర పరిస్థితిలో రక్తం అవసరం ఉంటే స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులకు ఫోన్ చేస్తే వెంటనే స్పందిస్తారని అన్నారు.రక్తదాన దినోత్సవం సందర్భంగా రక్త దానం చేసిన 52 మంది డాక్టర్లు, మెడికల్ రిప్రజెంటేటివ్ లకు కలెక్టర్ సర్టిఫికెట్లు అందించి సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు, ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ నాగార్జున రెడ్డి, జనరల్ సెక్రెటరీ డాక్టర్ అజిత్ మహమ్మద్, ట్రెజరర్ డాక్టర్ శిరీష్, ఎంజీఎం సూపరింటెండెంట్ డాక్టర్ కిషోర్,యువ నేతాజీ ఫౌండేషన్ ప్రతినిధులు అరుణ్, రాజుతదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇండ్లు ఇందిరమ్మ ఆశయానికి మరోసారి ప్రాణం పోసిన కాంగ్రెస్ ప్రభుత్వం

**తొలి సమయం వరంగల్ జూన్ 14**
ఇల్లుల కల సాకారం చేస్తూ బాపూజీనగర్ లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి బాపూజీ నగర్, బోడగుట్ట, కాజీపేట నియోజకవర్గంవరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు శనివారం రోజు 47వ డివిజన్ పరిధిలోని బాపూజీనగర్, బోడగుట్ట ప్రాంతాలలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసి, అధికారికంగా నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూఇందిరమ్మ ఇండ్లు పేద ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక అని పక్కా ఇంటితో ఓ బీదవాడ జీవితం మారుతుందని ఎమ్మెల్యే నాయిని అన్నారు.చిరకాలంగా ఆశతో ఎదురుచూస్తున్న వసతి కల కలలు కనే రోజు ఇది. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే పేదల కలల రాజధాని 'ఇంద్రమ్మ రాజ్యం' పునరుజ్జీవించిందని" ఆయన భావోద్వేగంగా పేర్కొన్నారు. అర్హులందరికీ ఇండ్లు మంజూరు చేస్తాం. ఎవరూ పక్కన పడిపోవద్దు. దరఖాస్తు చేసిన ప్రతి ఒక్కరినీ పరిశీలించి, నిజమైన అర్హులైన వారికి ఇళ్లు అందేలా అధికార



యంత్రాంగాన్ని ప్రత్యేకంగా నియమిస్తున్నాం అని తెలిపారు. నిర్మాణాలలో నాణ్యతకు ఎలాంటి రాజీ లేకుండా పర్యవేక్షణ కొనసాగుతుందనీ,అర్హులకే మొదట ప్రాధాన్యం ఇస్తామన్న విషయాన్ని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ లు జక్కుల రవీందర్ యాదవ్,సయ్యద్ విజయ శ్రీ రాజాలీ,మాజీ కార్పొరేటర్ రాంబాబు,డివిజన్ అధ్యక్షులు షేక్ అజ్గర్ నాయకులు మైస సిరిల్ లారెన్స్,ఇప్ప శ్రీకాంత్,దొంగల కుమార్ యాదవ్,తమ్మడి మానస మధు,చిలువేరు విజయ భాస్కర్,గరిగే శివ,దువ్వ రాజులు,కొమురవెల్లి రమేష్,తి రుపతి శ్రీనివాస్,పోగుల శ్రీనివాస్ ,మాతంగి స్వామి,దార్ల రాజకుమార్, కొంకటి శరత్నగర కాంగ్రెస్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పెద్దవంగర మండల తండాల్లో పల్లెబాట కార్యక్రమంలో పాల్గొన్న

# టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ పాలకుర్తి నియోజకవర్గ ఝాన్సి రాజేందర్ రెడ్డి



**తొలి సమయం తో రోజు జూన్ 14**
పెద్దవంగర మండల పరిధిలోని మొత్య తండా, శంకర్ తండా, బొత్తల తండా గ్రామాల్లో నిర్వహించిన పల్లెబాట కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. గ్రామాల్లోని ప్రతి తండా ప్రజల మధ్యకు వెళ్లి వారి సమస్యలను నేరుగా విని స్పందించారు..ప్రజలతో సమావేశం సందర్భంగా వారు గ్రామస్తుల సమస్యలు, అభ్యర్థనలను ఓపికతో విని, పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు..ఈ సందర్భంగా ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడ ుతూ..పల్లెబాట కార్యక్రమం ద్వారా మనకు గ్రామీణ జీవితంలోని అసలైన స్థితి తెలుసుకునే అవకాశం లభిస్తుంది. మొత్య తండా, శంకర్ తండా, బొత్తల తండా వాసులు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకున్నాం. వాటి పరిష్కారానికి మేము కట్టుబడి ఉన్నాం..అంతేకాకుండా, పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి గురించి ప్రత్యేకంగా ప్రశంసలు గుప్పిస్తూ, ఇంత చిన్న వయస్సులోనే ఎమ్మెల్యే ఎంతో సమర్థవంతంగా ప్రజల సమస్యలను తీరుస్తున్నారు. గ్రామీణ అభివృద్ధికి నిరంతరంగా శ్రమిస్తూ, ప్రజల మన్ననలు పొందుతున్నారు. పాలకుర్తి నియోజ కవర్గానికి ఒక వరం అని తెలిపారు.. మేము ఇద్దరం కలిసి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపేందుకు బలోపేతంగా కృషి చేస్తున్నాం. ప్రజల నమ్మకానికి తగిన విధంగా ప్రతి గ్రామానికి న్యాయం జరగేలా చూస్తాం అని ఝాన్సి రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు. గ్రామస్తులు తమ అభివృద్ధికి అండగా నిలుస్తున్న నేతల పట్ల కృతజ్ఞతలు తెలిపారు..

# పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి నిరసన సెగ

## పరామర్శకు ఎందుకు వచ్చినావు అంటూ నిలదీసిన కుటుంబ సభ్యులు

**తొలి సమయం కొడకండ్ల జూన్ 14**
దేవరుప్పుల మండలం, కామారెడ్డి గూడెం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు మొలుగూరి రమేష్ దశదిన కార్యక్రమానికి హాజరైన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పై తిరగబడిన కుటుంబ సభ్యులు, మా ఇంటికి రావొద్దు అంటూ,వెళ్లిపోవాలంటూ ఎదురు తిరిగిన వైనం చేసేదేం లేక వెనుదిరిగి వెళ్లిపోయిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి. కామారెడ్డి గూడెం కి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు మొలుగూరి రమేష్ అనారోగ్యం తో గత నాలుగు నెలలుగా హాస్పిటల్ లో చేరి చికిత్స పొందుతూ మరణిస్తే, హాస్పటల్లో ఉన్నప్పుడు కానీ మరణించినప్పుడు కానీ కనీసం పరామర్శకు రాకుండా నేడు దశదిన కార్యక్రమం



రావడానికి అర్హత లేదంటూ కుటుంబ సభ్యులు చెప్పడం జరిగింది.మరణించిన రోజు ఇదే గ్రామం నుండి ఉపాధ్యక్షురాలుగా పదవి వచ్చిందంటూ కార్ల ర్యాలీ తీసుకుంటూ సంబరాలు చేసుకుంటూ పోయి నేడు పరామర్శకు ఎందుకు వచ్చారంటూ నిలదీసిన కుటుంబ సభ్యులు.

## సీఎంఆర్ఎఫ్ కింద రూ. 1 లక్షా 20 వేల చెక్కును పాప తల్లిదండ్రులకు అందించిన మంత్రి కొండా సురేఖ

**తొలి సమయం వరంగల్ జూన్ 14**



వరంగల్ దేశాయిపేటకు చెందిన కొత్త రాకేశ్ కుమార్తె హన్విత పటేల్ ప్రిమేచుర్ సంబంధిత సమస్యలతో పుట్టిన నేపథ్యంలో ఆసుపత్రి ఖర్చులు పెద్ద ఎత్తున కాగా సీఎంఆర్ఎఫ్ కింద రూ. 1 లక్షా 20 వేల చెక్కును పాప తల్లిదండ్రులకు అందించిన అటవీ, పర్యావరణ,దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ.ఈ సందర్భంగా ఆ కుటుంబీకులు ఈ రోజు మంత్రి కొండా సురేఖని కలిసి కృతజ్ఞతలు తెలుపగా ఆ చిన్నారిని మంత్రి కొండా సురేఖ దీవించడం జరిగింది.భవిష్యత్ లో ఎటువంటి ఆరోగ్య సమస్య ఉన్నా తనను సంప్రదించాలని భరోసానివ్వడం జరిగింది.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన : ఎంపీ రవిచంద్ర

**తొలి సమయం వరంగల్ జూన్ 14**



బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర నూతన వధూవరులు అమీనా మహ్విన్-మహ్మద్ అద్నాన్ ఫరాజ్ లకు శుభాకాంక్షలు తెలిపారు, ఆశీస్సులు అందజేశారు.అల్హజ్ మహ్మద్ ఖుర్షీద్ ఏకైక కుమార్తె అమీనా మహ్విన్ నిఖా (పెళ్లి)మహ్మద్ రఫీఖ్ కుమారుడు అద్నాన్ ఫరాజ్ తో శుక్రవారం రాత్రి వరంగల్ లో ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా హన్మకొండ హంటర్ రోడ్డులోని కొడమ్ కన్వెన్షన్ హాలులో ఏర్పాటు చేసిన విందుకు ఎంపీ రవిచంద్ర హాజరై నూతన వధూవరులకు పుష్పగుచ్ఛాలు అందజేసి, ఆశీర్వదించారు.ఖుర్షీద్,ఆయన సోదరులకు వారి కుటుంబ సభ్యులకు ఎంపీ రవిచంద్ర హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయాలో పూజలు చేసిన డిప్యూటీ స్పీకర్ డోర్నకల్ శాసనసభ్యుడు రామచంద్రనాయక్

**తొలి సమయం దంతాలపల్లి జూన్ 14**
దంతాలపల్లి మండలం పెద్ద ముప్పారం గ్రామ సమీపంలో కుక్కడం గ్రామంలో గల లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయాన్ని డోర్నకల్ శాసనసభ్యుడు డిప్యూటీ స్పీకర్ రామచంద్రనాయక్ సందర్శించుకుని పూజలు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ సంపేట రాము, ఏఎంసి వైస్ చైర్మన్ దంతాలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు నాయక్, మండల యూత్ అధ్యక్షుడు సంపేట సురేష్, దుండి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు



## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు

# మంజూరు పత్రాలు అందజేత

### డోర్నకల్ శాసనసభ్యుడు డిప్యూటీ స్పీకర్ రామచంద్ర నాయక్



**తొలి సమయం దంతాలపల్లి జూన్ 14**
దంతాలపల్లి మండలం పెద్ద ముప్పారం గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు డోర్నకల్ శాసనసభ్యుడు శాసనసభ డిప్యూటీ స్పీకర్ డాక్టర్ రామచంద్రనాయక్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ ఏఎంసి వైస్ చైర్మన్ బట్టు నాయక్, పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆవుల మహేష్ కుమారుడు మాన్విక్ ను ఆశీర్వదించిన పిఎసిఎస్ చైర్మన్ సంపేట రాము గౌడ్

**తొలి సమయం దంతాలపల్లి జూన్ 14**



దంతాలపల్లి మండలం దాట్ల గ్రామానికి చెందిన ఆవుల మహేష్ కుమారుడు పుట్టినరోజు వేడుక జరిగినది. ఈ కార్యక్రమానికి పిఎసిఎస్ చైర్మన్ సంపేట రాము గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ఆశీర్వదించాడు. ఈ కార్యక్రమంలో దంతాలపల్లి మండల యూత్ అధ్యక్షుడు సంపెట సురేష్ కొమ్మినేని వెంకన్న పంజా అనిల్ లింగన్న హరీష్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## జులై 7న MRPS ఆవిర్భావ దినోత్సవం ప్రతి గ్రామ గ్రామాన జరుపుకోవాలి

**తొలిసమయం దంతాల పల్లి టౌన్ జూన్ 14:** రోజు MRPS మండల అధ్యక్షుడ ుసోమారపు లింగయ్యమాదిగ ఆధ్వర్యంలో, ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహి ంచడం జరిగింది ,అందులో భాగంగా జులై 7న MRPS ఆవిర్భావ దినోత్సవం ప్రతి గ్రామ గ్రామాన జరుపుకోవాలని, గ్రామాలకు ఇంచార్జిలను నియమించడం జరిగింది. ఇందులో భాగంగా 1)సోమారపు లింగయ్య పెద్ద ముప్పారం, దంతాలపల్లి ,బిరుశెట్టి గూడెం ,వేములపల్లి, 2)కొత్తపెల్లి మధు మాదిగ దాట్ల ,రామంజపురం, కుమ్మరి కుంట్ల , 3)కొత్తపల్లి వెంకన్న మాదిగ రామవరం, 4) ఇమ్మడి వెంకటేశ్వర్లు ,రేపునీ గున్నపల్లి,



# సిఆర్‌పీఎఫ్ క్రీడా ఉత్సవాలు



**చర్ల, జూన్ 14 :**
తెలంగాణ సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్గఢ్‌లో క్రీడా ఉత్సవాలు -2025ను ఛత్తీస్‌గఢ్ సెక్టార్ సి ఆర్ పీ ఎఫ్ తరపున 151 బెటాలియన్ నిర్వహిస్తోంది. సి జి సెక్టార్ ఐజి శ్రీ రాకేష్ అగర్వాల్ (ఐ పీ ఎస్ ) నేతృవం లో శ్రీ సూరజ్‌పాల్ వర్మ, డి ఐ జి (ఒపీ ఎస్ ) కొంట అధ్వర్యం లో క్రీడా ఉత్సవాలు -2025ను 151 బిఎన్ సి ఆర్ పీ ఎఫ్ కమాండెంట్ శ్రీ రాజీవ్ కుమార్ అధికారికంగా ప్రారంభించారు. క్రీడా ఉత్సవాలు ప్రారంభోత్సవం సందర్భంగా, చీఫ్ మెడికల్ ఆఫీసర్ అజయ్ కుమార్, సెకండ్ కమాండ్ ఆఫీసర్ శ్రీ అయోధ్య సింగ్, అసిస్టెంట్ కమాండెంట్ సుజిత్ కుమార్ సుమన్ 151 బెటాలియన్ గెజిటెడ్ అధికారులు, సబార్డినేట్ అధికారులు, స్థానిక పోలీసులు, సి ఆర్ పీ ఎఫ్ జవాన్లు మరియు సర్పంచ్, డిప్యూటీ సర్పంచ్, ముఖియా మరియు పమేడ్ యువ మంచ్, వివిధ గ్రామాల నుండి క్రీడా ఉత్సవాల పోటీలో పాల్గొనే అన్ని జట్లు హాజరయ్యారు. నక్సల్ ప్రభావిత ప్రాంతంలో ఉన్న ప్రతిభావంతులైన యువతను క్రీడల ద్వారా అనుసంధానించడం మరియు వారిని క్రీడల కోసం ప్రేరేపించడం దీని ప్రధాన లక్ష్యం. ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో, ఛత్తీస్‌గఢ్ సెక్టార్‌లోని ప్రతి బెటాలియన్ ద్వారా ప్రతిభావంతులైన యువ ఆటగాళ్లను ఎంపిక చేయడం ద్వారా జట్లు ఏర్పడ్డాయి. ఆ తరువాత, సెక్టార్ స్థాయిలో పోటీలో, రేంజ్ బీజాపూర్, రేంజ్ సుక్మా, రేంజ్ కొంటా నుండి రెండు జట్లు మరియు రేంజ్ దంతేవాడ మరియు జగదల్‌పూర్ నుండి ఒక జట్టు, మొత్తం 08 జట్లు, ఈ శ్రేణిలో విజేతలుగా నిలిచి ఆట చివరి దశకు చేరుకున్నాయి. ఈ పోటీని 151వ బెటాలియన్ పామెడ్ ఫుట్‌బాల్ గ్రౌండ్‌లో 13/06/2025 నుండి 14/06/2025 వరకు నిర్వాయించబడ్డది. ఇందులో బాగంగా రెండు రోజులుగా జరిగిన ఫుట్‌బాల్ ఆటలో రేంజ్ బీజాపూర్ ఏ ఎఫ్ సి మరియు రేంజ్ సుక్మా ఫైనల్ కి చెరుకున్నాయి. ఈరోజు జరిగిన ఫైనల్ మ్యాచ్ లో రేంజ్ సుక్మా 131 బెటాలియన్ విజేతగా నిలిచింది. విజేత గా నిలిచిన రేంజ్ సుక్మా 131 బెటాలియన్ 1,00,000/- మరియు ట్రోఫీ, రన్నరప్ గా ఉన్న రేంజ్ బీజాపూర్ 214 బెటాలియన్ 50,000/- మరియూ ట్రోఫీ, రెండవ రన్నరప్ గా దంతెవాడ 230 బెటాలియన్ 25,000/- మరియు ట్రోఫీ శ్రీ రాకేష్ అగర్వాల్ (ఐ పీ ఎస్ ) ,సి జి సెక్టార్ వారి చేతుల మధ్య ట్రోఫీ మరియు నగదు బహుమతి ప్రదానం చేసారు. అలాగే శ్రీ రాకేష్ అగర్వాల్ (ఐ పీ ఎస్ ) ,సి జి సెక్టార్ మాట్లాడుతు గ్రామీణ యువత ప్రతిభను వెలికితీసేందుకు, యువత అవగాహనను ప్రోత్సహించడానికి ప్రతి సంవత్సరం సి ఆర్ పీ ఎఫ్ క్రీడా ఉత్సవం నిర్వహిస్తారు.క్రీడల గురించి అవగాహన కల్పించడంలో మరియు గ్రామీణ యువతను జన జీవన స్రవంతి లో అనుసంధానించడంలో ఇది ముఖ్యమైన పాత్ర పోషిస్తోంది అని అన్నారు.

# ఓ నాన్న ...నీ మనసే వెన్న...

**చర్ల, జూన్ 14 :**
"మాతృదేవోభవ " "పితృదేవోభవ" "ఆచార్యదేవోభవ" ఈ మూడు శ్లోకాలు మన అందరి జీవితాల్లో అతి ముఖ్యమైనవి. మనందరికీ తల్లి తర్వాత అంతటి ముఖ్యమైన వారు ఎవరన్నా ఉన్నారంటే అది నాన్న.. అమ్మ నవమాసాలు మోసి మనల్ని కంటే మనల్ని చేయి పట్టి నడిపించేది నాన్న మాత్రమే అమ్మ కంటే పాలు పట్టేది నాన్నే అందుకే అంటారు "ఓ నాన్న నీ మనసే వెన్న "అని పిల్లల భవిష్యత్తు కోసం అహర్నిశలు కష్టపడి తన బాధను కళ్ళల్లో నింపుకొని పిల్లలతో ఆనందంగా ఉండేది నాన్న ఒక్కడే తన గురించి కూడా ఆలోచించకుండా అహర్నిశలు తన పిల్లల గురించి ఆలోచించేది నాన్న ఒక్కడే. తాను తిన్నా పస్తులు ఉన్నా తన పిల్లల కడుపు నిండితే చాలని తన పిల్లలకు ఆకలి బాధ తెలియకుండా ఉండేందుకు శ్రమించే వాడే నాన్న. తాను ముళ్ల బాటలో నడిచిన తమ పిల్లలకు పాదరక్షలు ఇచ్చేది నాన్నే.. తమ పిల్లల అభ్యున్నతి కోసం అభివృద్ధి కోసం కష్టపడి వారి విజయాలతో సంతోషపడేది నాన్న ఒక్కడే .మనందరి జీవితాల్లో అమ్మ ఎంత ముఖ్యమైనదో నాన్న కూడా అంత ముఖ్యమైన వాడు నాన్న . తాను సాధించలేని తాను నెరవేర్చలేని పనులను తన పిల్లలతో నెరవేర్చే లాగా కష్టపడి వారి అభివృద్ధిలో పగలు రేయి కష్టపడి తన కలలను తమ పిల్లలతో సాకారం చేసుకునేది నాన్న ఒక్కడే. ఈ ప్రపంచంలో వెలకట్టలేని ప్రేమలలో నాన్న ప్రేమ కూడా ఒకటి .తమ పిల్లల సంతోషాన్ని చూసి మురిసిపోయేది నాన్న ఒక్కడే తమ పిల్లల అభివృద్ధిని పక్కన వారు పొగుడుతూ ఉంటే పుత్రోత్సాహంతో పొంగిపోయేది నాన్నే .ఇలా తెర వెనక మన విజయాలకు మన అభివృద్ధికి అభ్యున్నతికి వెన్నుదండుగా ఉండి మనల్ని చేయి పట్టి నడిపించేది నాన్నే. ఈ అనంత కోటి ప్రపంచంలో జాతులు ఏదైనా అవి మనుషులైనా జంతువులైన తండ్రి చూపించే ప్రేమ ఒక్కటే పిల్లల పట్ల చూపించే ప్రేమ ఒకటే అమ్మ ప్రేమ కనిపిస్తుంది నాన్న ప్రేమ కనపడదు నాన్న ప్రేమ పిల్లల భవిష్యత్తుకి బాటలుగా నడిపిస్తుంది. జీవితంలో ఎంతో ముఖ్య వ్యక్తుల్లో మొదట అమ్మ, తర్వాత నాన్నే.. నాన్న అంటే గౌరవం, బాధ్యత, ఎనలేని ప్రేమ. మనల్ని ప్రేమిస్తూనే మన ఎదుగుదలకోసం లేని కోపాన్ని ప్రదర్శిస్తాడు. జన్మ జన్మలెత్తినా తండ్రి రుణం తీర్చుకోలేం. ఎన్ని కష్టాలొచ్చినా, నష్టాలొచ్చినా జీవన ప్రయాణాన్ని సాగిస్తూ తన పిల్లల కోసం సర్వస్వాన్ని త్యాగం చేస్తూ బయటి బాధలన్నింటిని ఇంట్లో కనిపించకుండా చేస్తూ ఓ రకంగా హుందాగా, గంభీరంగా ఉంటూనే ఒక్కడే బతుకు భారాన్ని అనుభవిస్తాడు. అమ్మ పడే కష్టాలను మనం చూడగలం. కానీ, నాన్న పడే కష్టాలను మనకి కనపడనీయకుండానే పెంచుతాడు నాన్న. చిన్న వయసు నుంచే బెత్తం పట్టుకుని మన అభివృద్ధికి పునాది వేస్తాడు నాన్న . కానీ నాన్న వయసు వచ్చే వరకూ తెలియదు నాన్న అలా ఎందుకు ఉంటున్నారనేది. అమ్మ గారం చేస్తే నాన్న పిల్లల ఉన్నతికి కఠినంగా ఉంటాడు . ఇంతటి ప్రేమ చూపించే నాన్న కోసం ఒక్కరోజు అంకితం చేయలేమా.. ఆయన అలా కఠవుగా ఉంటారు కాబట్టే చాలా మంది నాన్న భయంతో ఎదిగి జీవితంలో ఎలాంటి భయాలు లేకుండా బతుకుతున్నారు మరి. అందుకే, నాన్న చేసిన త్యాగాలకి ప్రతీకగానే ఆయనికి ఓ రోజుని అంకితం చేద్దాం. మారుతున్న కాలానుగుణంగా చిన్నప్పటి నుంచి నాన్న నుంచి పొందుతున్న ప్రేమని మనం పెరిగి పెద్దయ్యాక అభివృద్ధిలోకి వచ్చిన తరువాత ఆ ప్రేమని మన నాన్నకి ఇవ్వలేని పరిస్థితిలో ఉంటున్నాం. నాన్న మన కోసం అహర్నిశలు కష్టపడి తన కోరికలను కూడా చంపుకొని మనకోసం ప్రేమ చూపిస్తే మనం పెరిగి పెద్దయ్యాక వారికి ప్రేమను చూపించాల్సింది బదులు వృద్ధాశ్రమాలను చూపిస్తున్నాం .వృద్ధాశ్రమాల్లో వారి బాధకి ఒక రకంగా కారణమవుతున్నాము కావున ప్రతి ఒక్కరూ తమ తల్లిదండ్రులను ప్రేమిస్తూ తమ భవిష్యత్తుకు పునాదులు వేసిన తల్లికి తండ్రికి సరైన గౌరవం ఇస్తూ వారి సంతోషాలకి పాటుపడాలని కోరుకుంటూ ప్రపంచంలో ఉన్న ప్రతి తండ్రికి ఫాదర్స్ డే శుభాకాంక్షలు తెలియజేస్తూ తమ తండ్రుల యొక్క ఆనందానికి పిల్లలు కారణమవ్వాలని అహర్నిశలు కష్టపడిన ఎందరో తండ్రులకు తమ పిల్లలు చిరునవ్వులు అందించాలని కోరుకుంటున్నాం.



# నేషనల్ పార్క్ ఎన్కౌంటర్ పై మావోయిస్టులు లేఖ విడుదల

**చర్ల, జూన్ 14 :**
తెలంగాణ సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్గఢ్ లోని ఇంద్రావతి టైగర్ రిజర్వ్ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌కు సంబంధించి ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్‌లోని మావోయిస్టుల పశ్చిమ బస్తర్ విభాగం ఒక ప్రెస్ నోట్ విడుదల చేసింది మరియు ఈ ఎన్‌కౌంటర్‌లో జరిగిన నష్టాలను బహిరంగంగా వెల్లడించింది. ప్రెస్ నోట్‌లో, 7 మంది సహచరులు మరణించారని మావోయిస్టులు అంగీకరించారు.

పోలీసులు మావోయిస్టులను సజీవంగా పట్టుకుని చంపారని కూడా వారు ఆరోపించారు. బీజాపూర్‌లోని నేషనల్ పార్క్ ప్రాంతంలో జూన్ 5, 6 , 7 తేదీల్లో జరిగిన వేర్వేరు ఎన్‌కౌంటర్లలో ఏడుగురు మావోయిస్టులను హతమార్చినట్లు భద్రతా దళాలు పేర్కొన్నారు.ఈ నక్సల్ వ్యతిరేక ఆపరేషన్ మూడు రోజుల పాటు కొనసాగింది. ఈ ఎన్‌కౌంటర్‌లో, సైనికులు పెద్ద కేడర్ మావోయిస్టులను హతమార్చడంలో విజయం సాధించారు. మావోయిస్టుల పశ్చిమ బస్తర్ డివిజన్ కమిటీ కార్యదర్శి మోహన్ విడుదల చేసిన ప్రెస్ నోట్‌లో, కేంద్ర కమిటీ సభ్యుడు గౌతమ్ అలియాస్ సుధాకర్ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు భాస్కర్ సహా మొత్తం ఏడుగురు మావోయిస్టుల హత్య నిర్ధారించబడింది. దీనితో పాటు, మావోయిస్టులు దళంపై తీవ్రమైన ఆరోపణలు చేశారు మరియు అరపల్లి మరియు అన్నపూర్ గ్రామాల నుండి రెండు డజన్లకు పైగా గ్రామస్తులను అరెస్టు చేశారని మరియు ఈ సమాచారం ఇంకా బహిరంగంగా ప్రకటించబడలేదని చెప్పారు.

# వనవాసి పరిషత్‌కి బియ్యం,టవల్స్ వితరణ



**చర్ల,జూన్ 14:**
చర్ల మండలంలో గల వనవాసీ నిలయంకు శనివారం బియ్యం, టవల్స్ వితరణ చేసారు . ఆదివాసీ విద్యార్థులకు విద్యాబుద్దులతో పాటు వసతిని కల్పిస్తున్న చర్లలోని వనవాసీ కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యార్థి నిలయంకు ఆయిల్ బంక్ ఏరియా శ్రీ అభయాంజనేయ స్వామి వారి ఆలయ అర్చకులు అక్కిరాజు వెంకటేశ్వరరావు 30 కేజీల బియ్యం, 30 టవల్స్ ను అందచేసారు. శనివారం నిలయ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో వీటిని వనవాసీ జిల్లా సంఘటనా కార్యదర్శి కోరం సూర్యనారాయణ, చర్ల ప్రఖండ ప్రముఖ్ గొంది శోభన్‌బాబు, నిలయ ప్రముఖ్ గొంది ప్రసన్న కుమారికి అందచేసారు. ఆదివాసీ విద్యార్థుల కొరకు బియ్యం, టవల్స్ అందచేసిన అర్చకునికి నిలయ కమిటి సభ్యులు కృతజ్ఞతలు తెలియచేసారు.

## ప్రపంచ రక్తదాతల దినోత్సవ కార్యక్రమం

**చర్ల, జూన్ 14 :**



చర్ల మండలంలో శనివారం విజయ కాలనీలో డాక్టర్ హారిక ఆధ్వర్యంలో ప్రపంచ రక్త దాతల దినోత్సవం నిర్వహించటం జరిగినది. ఈ హెల్త్ మేళా లో రక్త దానం పై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. అదేవిధంగా కౌమార దశలో ఉన్న పిల్లలకు హెల్త్ ఎడ్యుకేషన్ వచ్చి అంగన్వాడీలో పల్లి పట్టీలు అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో డాక్టర్ హారిక మాట్లాడుతూ అందరూ రక్త దానం గురించి అవగాహన కలిగి ఉండాలని అదేవిధంగా చక్కటి పోషకాహారం పండ్లు ,ఆకుకూరలు తీసుకోవడం ద్వారా రక్తహీనత నుండి మనల్ని మనం కాపాడుకోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రామలక్ష్మి,హెల్త్ సూపర్వైజర్ రామ్ ప్రసాద్, మిడ్ హెల్త్ ప్రొవైడర్ శిరీష,తులసి,హెల్త్ అసిస్టెంట్ స్వరూప,అంగన్వాడీ టీచర్ పద్మ వతి ,ఆశ కార్య కర్త ఉషారాణి పాల్గొనారు.

## ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణి

**పాల్గొన్న భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ . తెల్లం వెంకటరావు**





**చర్ల, జూన్ 14 :**
చర్ల మండలం దేవరపల్లి గ్రామంలో శనివారం ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన వారికి మంజూరు పత్రాలను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. వారి సొంత ఇంటి కల నెరవేరుతున్నందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి కి, ఉపముఖ్యమంత్రి వర్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క కి, రెవెన్యూ శాఖ మంత్రి వర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు, మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST:MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101